విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల గురువారం 23 జనవరి 2025 పేజీలు : 6 వెల : 2.00


## రోడ్డు భద్రత బ్యానర్ల ఆవిష్కరణ




జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా రోడ్డు భద్రతకు సంబంధించిన బ్యానర్లు, పోస్టర్లను ఆవిష్కరించారు. తిమ్మాపూర్ మండలంలోని రేణికుంట గ్రామ సభకు హాజరైన మంత్రి బుధవారం ఈ బ్యానర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైన్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి, ఎంవిఐ రవికుమార్ పాల్గొన్నారు.

## వీరజవానుకు కన్నీటి వీడ్కోలు...



ఉగ్రవాద కాల్పుల్లో వీరమరణం పొందిన చిత్తూరు జిల్లాకు చెందిన జవాను కార్తీక్ అంత్యక్రియలు అధికార లాంఛనాలతో కన్నీటి వీడ్కోలు మధ్య బుధవారం మధ్యాహ్నం జరిగాయి. భారతమాత కోసం జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాదుల కాల్పులలో గాయపడి వీర మరణం పొందిన అమర జవాన్ కార్తీక్ యాదవ్ కు తల్లిదండ్రులు, ఎగువ రాగిమాని పెంట గ్రామస్తులు కన్నీటి వీడ్కోలు పలికారు. 28 ఏళ్ల బిడ్డను పోగొట్టుకున్న ఆ తల్లి (సెల్వి) శోకం తీరనిది. కానీ దేశం కోసం బిడ్డ ప్రాణాలర్పించాడని ఆ తల్లిదండ్రులు సెల్వి, వరద రాజులు గర్వపడుతున్నారు. ప్రభుత్వ అధికార లాంఛనాల నడుమ బుధవారం స్వగ్రామమైన బంగారు పాళ్యం మండలం ఎగువ రాగిమానిపెంట లో మధ్యాహ్నం 3 గంటల 45 నిముషాలకు అంతిమ క్రియలు నిర్వహించారు. డెత్ సర్మనీ పరేడ్ లో 4/8 గురా రైఫిల్ బెటాలియన్ లెఫ్టినెంట్ శివరాజ్ సింగ్ గిల్ నేతృత్వం లో 35 మందితో పెరేడ్ నిర్వహించి గౌరవ వందనం చేశారు. 23 మంది పెరేడ్ చేసి గాలిలోకి కాల్పులు చేశారు. అనంతరం అంత్య క్రియలను పూర్తి చేశారు. ఈ అంతిమ సంస్కారానికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పూతల పట్టు, చిత్తూరు శాసనసభ్యులు కె.మురళి మోహన్, గురజాల జగన్మోహన్, చిత్తూరు నగర మేయర్ అముద, చుడా చైర్ పర్సన్ కటారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, పలమనేరు ఆర్డిఓ భవాని బంగారు పాళ్యం తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్, మాజీ సైనికుల సంక్షేమ సంఘం, ఎం ఈ జీ సంఘం, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, ప్రజలు పెద్ద ఎత్తున విచ్చేశారు. జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాదుల కాల్పుల్లో అమరుడైన పంగల కార్తీక్ యాదవ్ (28) స్వగ్రామం బంగారు పాళ్యం మండలం ఎగువ రాగిమాను పెంట. వీరి తల్లిదండ్రులు సెల్వి , వరదరాజులు, అన్న రాజేష్. పదేళ్ల క్రితం ఆర్మీ లో చేరిన కార్తీక్ యాదవ్ రాజస్థాన్ ఆర్మ్ డ్ రెజిమెంట్ లో ఏడేళ్ల పాటు పనిచేశాక రెండేళ్ల క్రితం జమ్మూకు బదిలీ అయ్యారు. ఉగ్రవాదులను ఏరివేసే కూంబింగ్ రైఫిల్ విభాగంలో పనిచేస్తున్నారు. ఆదివారం జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాదులతో జరిగిన పోరు లో కార్తీక్ తీవ్రంగా గాయపడి ఆర్మీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మరణించారు. వీర జవాన్ మరణ వార్త పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జిల్లా ఇన్చార్జి మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి, మంత్రి నారా లోకేష్, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాద రావు, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వీర జవాన్ కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని తెలిపారు.

## గ్రామ సభలు ముగిసినా కొత్త రేషన్ కార్డులు




తెలంగాణలో రేషన్ కార్డులపై మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన చేశారు. గ్రామసభలు ముగిసినా కొత్త రేషన్ కార్డులిస్తామని చెప్పారు. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ఇస్తామన్నారు. రేషన్ కార్డు ప్రక్రియ పూర్తి కాగానే ప్రతి వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం అందజేస్తామన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. చారిత్రక మార్పు కోసం కోసం కాంగ్రెస్ ముందడుగు వేసిందన్నారు ఉత్తమ్. గతంలో పెట్టుకున్న అప్లికేషన్ లు పరిశీలనలో ఉన్నాయన్నారు ఉత్తమ్. ఆహారభద్రత చట్టం తెచ్చింది కాంగ్రెస్ పార్టీనేనన్నారు. ప్రస్తుతం 90 లక్షల రేషన్ కార్డులున్నాయన్నారు. పదేళ్ల %దీ=చా% పాలనలో 40 వేల రేషన్‌కార్డులే ఇచ్చారని ఫైర్ అయ్యారు. రేషన్ కార్డులపై బీఆర్ఎష్ దుష్ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇంటి కోసం 5 లక్షలు అందజేస్తామన్నారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. రైతు భరోసా ఎకరాకు 12 వేలు అందజేస్తామన్నారు. వ్యవసాయం చేసుకునే భూమికి మాత్రమే ఇస్తామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద వ్యవసాయ మహిళా కూలీలకు సంవత్సరానికి 12 వేలు ఇస్తామని చెప్పారు ఉత్తమ్. ఏ ప్రభుత్వం ఇన్ని సంక్షేమ పథకాలు ఇవ్వలేదని.. కాంగ్రెస్ మాత్రమే ఇస్తుందన్నారు.

## తెలంగాణలో అర్హులందరికీ పథకాలు అందజేస్తాం: మంత్రి సీతక్క




పదేండ్ల తర్వాత తెలంగాణలో గ్రామ సభలు జరుగుతున్నాయని మంత్రి సీతక్క అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యేలు చెప్పినోళ్లకే పథకాలు అందేవని, ఫాంహౌస్?లలో లబ్దిదారుల జాబితాలు తయారయ్యేవని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా పథకాలు అందించనుందని చెప్పారు. గ్రామ సభలు నిర్వహించి ప్రజల సమక్షంలోనే లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని చెప్పారు. ఇవాళ మంత్రి మీడియాతో చిట్ చాట్ చేశారు. నిన్న రాష్ట్ర వ్యాప్తంగా 3,410 గ్రామాల్లో సభలు నిర్వహించామని అన్నారు. కేవలం142 గ్రామాల్లోనే ఆందోళనలు జరిగాయని అన్నారు. అంటే కేవలం 4% గ్రామాల్లోనే గొడవలు జరిగాయని తెలిపారు. అది కూడా బీఆర్ఎస్ నాయకులు కావాలనే గొడవలు చేయించారని చెప్పారు. 96% గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో సభలు జరిగినట్టు మంత్రి చెప్పారు. పదేండ్ల తర్వాత గ్రామ సభలు నిర్వహిస్తున్నందున ప్రజలు ఉత్సాహంగా హాజరవుతున్నారని చెప్పారు. ప్రజాస్వామ్య బద్ధంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుంటే బీఆర్ఎస్ నాయకులు కావాలని రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. పదేండ్లుగా బీఆర్ఎస్ సర్కారు రేషన్ కార్డులు ఇవ్వలేదని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్ మాటలు నమ్మి కొందరు ఆర్థిక రాజకీయ, సామాజిక సర్వేలో పాల్గొనలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు వాళ్లకు పథకాలు రావేమోననే ఆందోళన ఉందని అన్నారు. అర్హులందరికీ పథకాలు అందుతాయని, ఆందోళన చెందవద్దని సీతక్క అన్నారు. గ్రామసభల్లో కూడా దరఖాస్తులు తీసుకుంటామని చెప్పారు. వందల ఎకరాల భూమి ఉన్నవారికి గతంలో రైతు బంధు ఇచ్చారని గుర్తు చేశారు. త్వరలోనే సర్పంచ్ ఎన్నికలు...ముఖ్యమంత్రి దావోస్ పర్యటన ముగించుకొని వచ్చాక బీసీ కమిషన్ రిపోర్ట్?పై ఆమోద ముద్రపడుతుందని సీతక్క చెప్పారు. త్వరలోనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తామని, ప్రత్యేక అధికారుల పాలన కారణంగా కేంద్రం నుంచి నిధులు ఆగిపోయాయని అన్నారు. స్కీంలకు దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని చెప్పారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## వనపర్తిలో లోన్ పేరుతో మోసం
## ముగ్గురు అరెస్ట్




గోపాల్‌పేట మండలం పొలికేపాడు గ్రామానికి చెందిన కావలి శివుడికి ఇటీవల ఓ గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేశాడు. తనకు 'ధని' లోన్ సర్వీసెస్ నుంచి లోన్ మంజూరు అయిందని, ఈ డబ్బులను అకౌంట్‌లో వేసేందుకు ఇన్సూరెన్స్, జీఎస్టీ, టీడీఎస్, ప్రాసెసింగ్ ఫీజును ముందుగానే చెల్లించాలని చెప్పారు. దీంతో శివుడు గతేడాది నవంబర్ 29న పలు దఫాలుగా రూ. 32,135లను గుర్తు తెలియని వ్యక్తి సూచించిన అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేశాడు. అయినా ఇంకా డబ్బులు వేయాలని అడుగుతుండడంతో అనుమానం వచ్చిన శివుడు సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన ఆఫీసర్లు ఎంక్వైరీ చేయగా ఈ దందాలో మొత్తం 55 మంది ఉన్నట్లు గుర్తించారు. ఇందులో శివుడిని మోసం చేసిన మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేటకు చెందిన సూర్తితండాకు చెందిన ముదావత్ నరేశ్‌నాయక్, వెంకటేశ్‌నాయక్, చందూనాయక్‌ను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వీరి వద్ద నుంచి రూ. 30 లక్షల విలువైన కారు, జేసీబీ, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో సైబర్ క్రైం ఎస్సై రవిప్రకాశ్, వనపర్తి సీఐ కృష్ణయ్య, గోపాలపేట ఎస్సై నరేశ్ పాల్గొన్నారు. కేసుకు సంబంధించిన వివరాలను మంగళవారం ఆయన వెల్లడించారు.

# ప్రజాపాలన సభలను సందర్శించిన ఆర్డీఓ



**జహీరాబాద్, జనవరి 22 (మన వార్త):** రేషన్ కార్డు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తీసుకోవాలని జహీరాబాద్ ఆర్డీఓ అన్నారు. జహీరాబాద్ పురపాలక సంఘం పలు వార్డులలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పట్టణం ఆయా వార్డులలో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమాలను పరిశీలించారు. ప్రజలు ఇచ్చిన రేషన్ కార్డు దరఖాస్తులను అధికారులు పరిశీలించి తీసుకోవాలి ఆర్డీఓ అధికారులకు సూచించారు. ప్రజలు అడిగినా సందేహాలకు సరైన సమాచారం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో పురపాలక సంఘం కమీషనర్, సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుధ్యంలో మున్సిపల్ నిర్లక్ష్యం



**జహీరాబాద్, జనవరి 22 (మన వార్త):** పారిశుద్ధ్య పనులలో జహీరాబాద్ పురపాలక సంఘం అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. జహీరాబాద్ పట్టణంలోని పలు వార్డులలో రోజువారీ చెత్త శుభ్రం చేయకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోతుంది. చెత్త కుప్పలపై పందులు, దోమలు తిష్ట వేస్తున్నాయి. దీనితో వాతావరణ కాలుష్యంతో పాటు, అక్కడి ప్రాంతం లో చెలరేగే దుర్గంధంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పందులు, దోమలు తిరిగాడుతుండడంతో చిన్న పిల్లలు, వయో వృదులు ఎక్కువగా అనారోగ్యాల పాలవుతున్నారు. పురపాలక సంఘం పారిశుద్ధ్య (శానిటరీ) అధికారులకు, వాతావరణ కాలుష్య నివారణ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆయా వార్డుల ప్రజలు అధికారుల తీరును విమర్శిస్తున్నారు.

# గ్రామస్థుల అనుమానం నిజమైంది



**-కూతురి హంతకుడు తండ్రి అని తేలింది..**

**జహీరాబాద్, జనవరి 22 (మన వార్త):** బావిలో శవమై తెలిన బాలిక వైష్ణవి హంతకుడు కన్న తండ్రి అని పోలీస్ అధికారుల విచారణలో తేలింది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం రాయికోడ్ మండలం సంగాపూర్ గ్రామంలో జరిగిన విషాద సంఘటన పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కన్న తండ్రి కూతురిని వ్యవసాయ బావిలోకి తోసి హత్య చేశాడు. మృతురాలి నానమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో, గ్రామస్థుల అనుమానాలను దృష్టిలో పెట్టుకొని వైష్ణవి తండ్రి అయిన సతీష్ ను పోలీసులు విచారణ చేపట్టారు. అందులో భాగంగా తన కూతురుని తనే చంపినట్లు సతీష్ ఒప్పుకున్నాడు. ఈ నెల 9న తన కూతురు వైష్ణవి (11)ని గ్రామ పొలిమేరలోని వ్యవసాయ బావివద్దకు తీదుకునిపోయి బావిలోకి తోసేశాడు. ఈ నెల16 న బావిలో వైష్ణవి మృతదేహం విషయం స్థానికుల ద్వారా పోలీసులకు సమాచారం అందింది. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కుటుంబ కలహాలతో సతీష్ భార్య పిల్లలను వదిలేసి వెళ్లిందని, ఆ కక్షతోనే కూతురును హత్య చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు జహీరాబాద్ గ్రామీణ సీఐ జక్కుల హనుమంతు మీడియాకు వెల్లడించారు. కోర్టు సూచన మేరకు నిందితుడి పై హత్య కేసు నమోదు చేసి రిమాండ్?కు తరలించారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం



**-భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి**

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని భువనగిరి జిల్లా శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం రోజు భువనగిరి మండలం అనంతారం గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలనకు జిల్లా కలెక్టర్ , స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా , ఇందిరమ్మ ఇళ్లు , రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేయనున్నందున ఆయా పథకాల క్రింద అర్హులుగా గుర్తించబడిన వారి ముసాయిదా జాబితాను గ్రామ సభలో అందరి సమస్యలను చదివి వినిపించారు. గ్రామ సభలలో లబ్ధిదారులు జాబితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళనకు గురి కావలిసిన అవసరం లేదని రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ప్రజా పాలనలో భాగంగా భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సంవత్సరానికి రూ.12,000 వేల రూపాయల చొప్పున అందించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో నమోదు చేయబడి , 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన గుంట భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందఅన్నారు. ప్రజా పాలన గ్రామ సభలో అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూమికి ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని అన్నారు. కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం , అలాగే కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం లేదా తొలగించడం జరగలేదని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను జారీ చేయడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి , రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , ఎంపీడీఓ శ్రీనివాస్ , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు ఎంపికలో అర్హులకు అన్యాయం జరగకూడదు శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 22 (మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాతకొత్తగూడెం నాలుగో వ వార్డులో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా అర్హుల కొరకు ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన వార్డు సభలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గంలో అధికారులు లబ్ధిదారుల ఎంపికలు విషయంలో అర్హులైన వారికి అన్యాయం జరగకుండా చూడాలని అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించాలని ఎక్కడ అవినీతికి తావిలేకుండా పారదర్శకంగా ఈ ఎంపిక జరగాలని నో రికమండేషన్స్ అని,ఇందిరమ్మ కమిటీలు లబ్ధిదారుల ఎంపికలో అధికారులకు పూర్తిస్థాయి సమాచారాన్ని తెలియజేస్తూ న్యాయబద్ధంగా ఎంపిక చేయాలని వారు కోరారు విడతల వారీగా నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరయ్యే ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేదవాడి అందే విధంగా చూస్తానని, అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు అందే విధంగా చూడాలని, రైతు భరోసా విషయంలో అర్హులైన ప్రతి రైతుని గుర్తించాలని, వారు అధికారులని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో వారితో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా అధికారులు అర్ ఐ అలిమ్,వార్డు ఆఫీసర్స్ రమూర్తి,నాగశ్రీ ,జూనియర్ అసిస్టెంట్ రవికుమార్,బిల్ కలెక్టర్ సంతోష్,రికార్డు అసిస్టెంట్ జవిద్ పాషా,వార్డు మెంబర్ సుజాత,ఇందిరమ్మ కమిటీ సభ్యులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, భాగ్యలక్ష్మి,సాంబ,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## అయోధ్య దర్శనానికి రైలు జమ్మికుంట రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం మంత్రి బండి సంజయ్ కు వినతి



**-మంత్రి సానుకూల స్పందన..**

**జమ్మికుంట, జనవరి 22( మన వార్త ప్రతినిధి):**

అయోధ్య దర్శనానికి రైలు జమ్మికుంట రైల్వే స్టేషన్ అభివృద్ధి,ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన సమీక్ష సమావేశం నిర్వహించడానికి పట్టణానికి రావాలని జమ్మికుంట బిజెపి నాయకులు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కి వినతి పత్రాన్ని అందజేశారు.జమ్మికుంట పట్టణంలోని రైల్వే స్టేషన్ లో దీర్ఘకాలిక సమస్యలు మరియు పలు రాళ్లు నిలుపుదల కోసం మరియు భక్తులు అయోధ్య దర్శన కోసం ఎదురుచూస్తున్నారని, ఒక రైలును నడిపించి భక్తులకు సౌకర్యం కల్పించాలని కోరారు. అదేవిధంగా జమ్మికుంట పట్టణ కేంద్రంగా సుమారు 7000 మందికి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన శిక్షణ పొందినా లబ్ధిదారులకు తో సమావేశం నిర్వహించాలని కోరారు.వచ్చే నెల పార్లమెంటు సమావేశాల తరువాత తప్పకుండా వస్తానని సహాయ మంత్రి బండి సంజయ్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కొలకాని రాజు, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, బిజెపి నాయకులు పొన్నగంటి రవి కుమార్, గాండ్ల సంపత్ ,చిర్యాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహుడే కెసిఆర్ తో గుడి కట్టించుకున్నాడు



**-యాదగిరిగుట్ట టెంపుల్ సిటీ ఆఫ్ ది నేషన్..**

**-గిరి ప్రదక్షణలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎవరికీ సాధ్యం కానీ విధంగా రూ. 1200 వేలకోట్లతో యాదగిరిగుట్ట ఆలయాన్ని టెంపుల్ సిటీ ఆఫ్ ది నేషన్ గా అభివృద్ధి చేశామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆలయాన్ని గొప్పగా పునర్నిర్మించేలా సాక్షాత్తు లక్ష్మీ నరసింహస్వామియే కెసిఆర్ కు శక్తిని ప్రసాదించారని ఆమె పేర్కొన్నారు. స్వాతి నక్షత్రం సందర్భంగా మాజీ శాసన సభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , బూడిద బిక్షమయ్య గౌడ్ , బిఆర్ఎస్ శ్రేణులు , భక్తులతో కలిసి యాదగిరిగుట్ట గిరి ప్రదక్షణ చేశారు. అనంతరం కాలినడకన కొండపైకి వెళ్లి గర్భగుడిలో స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహుడిని దర్శించుకొని మొక్కును చెల్లించుకున్నారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ రాజకీయాలతో సంబంధం లేకుండా కేసీఆర్ మంచి సంకల్పంతో యాదగిరిగుట్ట ఆలయాన్ని పునర్నిర్మించారని , అదే ఓరవాడిని రాజకీయాల కతీతంగా ప్రస్తుత ప్రభుత్వం కూడా కొనసాగిస్తూ అభివృద్ధి చేయాలని ఆమె కోరారు. కొండపైన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పెండింగ్లో ఉన్న నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె ప్రభుత్వానికి సూచించారు.

# మూసి పేరుతో కోట్ల ప్రజాధనం లూటీ చేసింది కాంగ్రెస్



**-మూసి నది కాలుష్యానికి కారణం కాంగ్రెస్ పార్టీ..**

**-మూసి ప్రక్షాళన అంటూ పేదలను రోడ్డుపైకి ఇడ్చింది కాంగ్రెస్...**

**-మూసిని ఏటీఎంగా మార్చుకుని పేదల ఇల్లు కులుస్తున్నారు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొని మాట్లాడుతూ యదగిరిగుట్టను కేసీఆర్ మహాద్భుతంగా అభివృద్ధి చేశారు. లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి. యదగిరిగుట్టలో మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలి. ఉమ్మడి నల్లగొండ అంటేనే చైతన్యానికి మారు పేరు. కేసీఆర్ నాయకత్వంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగింది. మిషన్ భగీరథ నీళ్లు ఇవ్వడం ద్వారా నల్లగొండ జిల్లాలో జీరో ఫ్లోరైడ్ అని పార్లమెంట్ లో ప్రకటించారు. నల్లగొండ జిల్లాలో కేసీఆర్ చేసిన అద్భుతం అది. మూసి నది కాలుష్యానికి కారణం కాంగ్రెస్ పార్టీ. మూసి నదిని శుద్ధి చేయాలని కేసీఆర్ నడుం బిగించారు. ఎస్ టి పి ప్లంట్ లను ఏర్పాటు చేసింది కేసీఆర్. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ మూసిని ఏటీఎం గా మార్చుకున్నారు. మూసి పేరుతో కోట్ల ప్రజాధనం లూటీ చేస్తున్నారు. మూసి ప్రక్షాళన అంటూ పేదలను రోడ్డున పడేస్తున్నారు..పేదల ఇల్లు కులుస్తున్నారు..మూసి ప్రాజెక్టులో ధనాన్ని దోచి , ఢిల్లీకి కప్పం కట్టెల కాంగ్రెసు కుట్ర చేస్తుంది. రౌడీ ముకలతో దాడులకు దిగుతున్నది కాంగ్రెస్ వాళ్లు..భౌతిక దాడులు చేస్తున్నారు. 61 లక్షల సభ్యత్వాలు ఉన్న పార్టీ మా బిఆర్ఎస్ పార్టీ. మిము తల్చుకుంటే కాంగ్రెస్ నాయకులు ఎక్కడ తిరగలేరు. పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాల ఏర్పాటు చేసినాం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3 మేడీకల్ కాలేజీలను ఏర్పాటు చేసుకున్నాం. రాష్ట్రవ్యాప్తంగా అద్భుతమైన కలెక్టరేట్ లను కట్టించిన ఘనత కెసిఆర్ ది. ఆదాయాన్ని పెంచి పేదలకు పంచేలా మా పాలన సాగింది. కాంగ్రెస్ ఇప్పుడు పెడుతున్న గ్రామ సభలు గందరగోళంగా మారాయి. లబ్ధి దారులకు పథకాలు రాకపోవడంతో ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. ప్రభుత్వం పై తిరుగుబాటు మొదలైంది..అన్ని పథకాల్లో కోతలు పెట్టారు..దాన్యం కొనుగోళ్లు లలో గోల్ మాల్ చేశారు..10 శాతం కూడా దాన్యాన్ని కొనుగోలు చేయలేదు..నీటి ప్రాజెక్టులను మూలకు పడేసారు..నల్లగొండ జిల్లాలో ఎక్కడికక్కడ ప్రాజెక్టులు నత్తనడక నడుస్తూన్నాయి. సాగర్ ను కె ఆర్ ఎం బి కి అప్పజెప్పారు. కాంగ్రెస్ వాళ్లు..ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ యసంగిలో ఎస్సారెస్పీ కింద నీళ్లు ఇవ్వకుండా పంటలను ఎండబెట్టారు. కేసీఆర్ ఆనవాళ్ళు తుడిచి వేయాలని కుట్ర చేస్తున్నారు. అది ఎవ్వరి వల్ల సాధ్యం కాదు..కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టే రోజులు రాబోతున్నాయి. పెన్షన్ లు పెంచలేదు..కాంగ్రెస్ అంటేనే ప్రజలు భయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి , గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , గాదారి కిషోర్ , బూడిద బిక్షమయ్య గౌడ్ , జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి బిఆర్ఎస్ పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ , చిలుమూర్తి లింగయ్య , పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కవిత



**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భువనగిరి మండల పార్టీ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్ ను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా మరియు భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి , ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , బిఆర్ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి నాతో కలిసి బిఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు , కొలుపుల అమరేందర్ , పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి , జిల్లా యువజన నాయకులు ర్యాకల శ్రీనివాస్ , రాసాల మల్లేష్ , పుట్ట వీరేష్ యాదవ్ , సిలివేరు మధు బిఆర్ఎస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలు అందిస్తాం



**-భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి..**
**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి**

18 , 23 , 25 వార్డులలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా బుధవారం రోజు భువనగిరి పట్టణ పురపాలక సంఘం ఆధ్వర్యంలో 18 , 23 , 25 వార్డులలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 6 గ్యారంటీ పథకాలను ప్రజలందరికీ అందించాలని ప్రజల వద్దకే అధికారులను వచ్చే విధంగా వార్డు సభలు ఏర్పాటు చేసి ప్రజల నుండి నేరుగా అర్జీలను తీసుకోవడం జరుగుతుంది ఖాళీ స్థలం కలిగి ఉండి ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా 5 లక్షల రూపాయలతో ఇండ్లు నిర్మాణం చేపిస్తామని , గత పది సంవత్సరాల నుండి నూతనంగా వివాహాలు చేసుకున్న దంపతులకు రేషన్ కార్డు లేక అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు వాళ్లకు అందకపోవడం వల్ల పేద ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారాని రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరికి నూతనంగా రేషన్ కార్డులు అందిస్తామన్నారు. అలాగే రైతు భరోసా పథకం ద్వారా వ్యవసాయ యోగ్యమైన భూములకు రూ. 12000 పంట పెట్టుబడి అందిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలంలోనే పేద ప్రజలకు ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు , జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తే , మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ , ఆయ వార్డుల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## భువనగిరి కి మెడికల్ కాలేజీ తెచ్చింది బిఆర్ఎస్ అని అబద్ధాలిడిన ఎమ్మెల్సీ కవిత



**-కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ అతహార్ ఆగ్రహం వ్యక్తం..**
**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి జిల్లా కేంద్రంలో ఒక మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మూడు మెడికల్ కాలేజీలు తామే ఇచ్చామని అబద్ధాలు చెప్పటం హాస్యాస్పదం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ అతహార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అతహార్ ఒక వీడియో విడుదల చేసి ప్రజలు నిజాలు గ్రహించాలని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ లో మెడికల్ కళాశాల కొరకు ప్రయత్నం చేసినా అది వృధా కావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భువనగిరి మున్సిపల్ కేంద్రంలోని పగిడిపల్లి లోని పాత కలెక్టర్ భవనంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు కొరకు భువనగిరి ఏరియా ఆసుపత్రిని అనుసంధానం చేస్తూ అనుమతి కొరకు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వైద్య శాఖ మంత్రిని సంప్రదదించి ప్రభుత్వ మెడికల్ కళాశాల కొరకు ప్రయత్నం చేశారని తెలిపారు. అదే విదంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఢిల్లీ లోని నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ ఎం సి) వారితో మాట్లాడి కళాశాల ఏర్పాటులో తన వంతు పాత్ర పోషించారన్నారు. భువనగిరి ఎమ్మెల్యే మరియు ఎంపి ల కృషి తో 2024 సంవత్సరం నుండి 50 మంది విద్యార్థులతో భువనగిరి ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అనుమతి లభించి నేడు కళాశాల ప్రారంభం కావడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా కల్వకుంట్ల కవిత వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదలకు ఇండ్ల రేషన్ కార్డులు



**-పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి...**

**గండీడ్ . జనవరి 22 (మన వార్త ప్రతినిధి)**:గండీడ్ మండలం పెద్దవార్వాల్ గ్రామంలో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా అధికారులు కృషి చేయాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లను ఇప్పటికే అమలు చేస్తున్నారు.జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా,రైతు భరోసా పథకాలకు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారితో పాటు, దరఖాస్తు చేసుకొని వారి నుండి దరఖాస్తుల స్వీకరించి అర్హులైన ప్రతి ఒక్కరికి జనవరి 26 నుండి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవన్న,పిసిసి సభ్యులు నరసింహారావు,గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ బాలస్వామి, వెన్న చేడ్ మాజీ సర్పంచులు అనంత లక్ష్మారెడ్డి,పుల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆశి రెడ్డి,పులిందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలులి



**కల్వకుర్తి.జనవరి 22 మన వార్త ప్రతినిధి**
**-మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములులి..**

కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభకు ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సభలో ప్రజలను ఉద్దేశించి జిల్లెల్ల రాములు మాట్లాడుతూ,అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని అన్నారు. లబ్ధిదారుల లిస్టులో పేర్లు లేనివారు ఉంటే పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను పరిశీలించి అర్హులకే పథకాలు అందించేటట్లు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు, గత పాలకుల నిర్లక్ష్యం వలన సంక్షేమ పథకాలు అర్హులకు అందలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకట్ రాములు, గ్రామ కార్యదర్శి తిరుపతయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొమ్మగోని రవి గౌడ్, నాప మల్లయ్య, ఎముక లావణ్య రవి, గుమ్మకొండ నాగమ్మ మహేందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, గ్రామ సభ ఇంచార్జ్ అధికారులు రమేష్, ప్రసన్న లతో పాటు పలు శాఖల అధికారులు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి పొందేందుకు గ్రామ వార్డు సభలను సద్వినియోగం చేసుకోవాలి



**-ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియ..**
**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**
**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి పొందేందుకు అర్హులైన ప్రతి ఒక్కరు గ్రామ , వార్డు సభలను సద్వినియోగం చేసుకోవాలని సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధ వారం రోజు పోచంపల్లి మున్సిపాలిటీ , బీబీనగర్ మండలం రాఘవపురం గ్రామాలలో జరుగుతున్న ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొని లబ్ధిదారులు ఇచ్చే దరఖాస్తుల పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా , ఇందిరమ్మ ఇళ్లు , రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేయనున్నందున ఆయా పథకాల క్రింద అర్హులుగా గుర్తించబడిన వారి ముసాయిదా జాబితాను గ్రామ సభలో అందరి సమస్యలను చదివి వినిపించారు. గ్రామ సభలలో లబ్ధిదారులు జాబితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళనకు గురి కావలిసిన అవసరం లేదని రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామని అన్నారు. ఈ ప్రక్రియ నిరంతర కొన సాగుతుందని , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ప్రజా పాలనలో భాగంగా భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సంవత్సరానికి రూ. 12,000/- (పన్నెండు వేల రూపాయల చొప్పున రెండు విడత లుగా ఒక్కో విడత 6 వేల రూపాయల చొప్పున అందించడం జరుగుతుందని , మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నమోదు చేయబడి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన గుంట భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని , ఈ మేరకు ఇంకా మిగిలిపోయిన అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించి , వారిని కూడా ఈ పథకంలో చేర్చడం జరుగుతుందని వివరించారు. పంట సాగుకు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని అన్నారు. ఎంతో కాలం నుండి ఎదురు చూస్తున్న వారు కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం , అలాగే కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం లేదా తొలగించడం జరగలేదని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను జారీ చేయడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. అర్హుల నిర్ధారణ కోసం సామాజిక-ఆర్థిక సర్వే , మీ సేవా దరఖాస్తులు , గ్రామ సభలు , వార్డు సభల ద్వారా అందిన దరఖాస్తులను స్వీకరించి , సమగ్రంగా పరిశీలన జరుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ , బీబీనగర్ ఎంపీడిఓ శ్రీనివాస్ రెడ్డి , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 108 బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో స్వామివారికి అష్టదళ పాదపద్మార్చన



**-అంగరంగ వైభవంగా శ్రీనివాసుడి నిత్య కళ్యాణ..చూసి తరించిన భక్తజన బృందం...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో బుధవారం రోజు స్వామివారి నిత్య కైంకర్యములలో భాగంగా కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి బుధవారం రోజు సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు 108 బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవను నిర్వహించడం జరిగింది. భక్తులు స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణా భరణాలతో పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 4500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమివగా ఆలయ అర్చకులు స్వామివారికి మహా మంగళ హారతులను సమర్పించారు. నేడు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి గోపికృష్ణ మురళీకృష్ణలు తెలియజేశారు.

## విద్యార్థులతో వెట్టి చాకిరి చేపిస్తున్న ప్రైవేట్ పాఠశాల



**-చోద్యం చూస్తున్న విద్యాధికారులు..**

**హసన్ పర్తి జనవరి 22(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా, హసన్ పర్తి మండల కేంద్రంలోని ఎర్రగట్టుగుట్ట సమీపంలోని ప్రైవేట్ పాఠశాలలో చదువుకునే విద్యార్థులతో ఎట్టి చాకిరి చేపిస్తున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. చదువు చెప్పే గురువులే విద్యార్థులతో వెట్టిచాకిరి చేపిస్తున్నరని, ఆ ప్రైవేట్ పాఠశాల సమీపన నివాసం ఉండే స్థానికులు పిల్లలతో వెట్టి చాకిరి చేపిస్తున్న దృశ్యాలను వారి ఫోన్లల్లో చిత్రీకరించి స్థానిక విలేకర్లకు అందచేశారు. చదువుకునే విద్యార్థులతో ఇలా వెట్టి చాకిరి చేపించడం చాలా బాధాకరమని, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుకొని ప్రయోజకులు అవుతారని ఆశతో పాఠశాలకు ఫీజులు చెల్లించి పంపిస్తే, పాఠశాల యజమాన్యం మాత్రం పిల్లలతో వెట్టి చాకిరి చేపిస్తూ నానా రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అందరికీ కనిపించేలా పట్టపగలే ఇలాంటి పనులు చేపిస్తున్న పాఠశాల లోపల, రాత్రి వేళలో ఎలాంటి పనులు చేపిస్తున్నారో అని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఈ పాఠశాలకు అసలు ఎంతవరకు పర్మిషన్ వున్నది, పాఠశాలలో ఏ లాంటి వసతులు ఉన్నాయని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఈ పాఠశాల మీద గతంలో మండల విద్యాధికారికి దృష్టికి పలుమార్లు తీసుకుపోయిన ఎలాంటి ప్రయోజనం లేదు. విద్యార్థులతో పనులు చేపిస్తూ వారి భవిష్యత్తును దెబ్బతీస్తున్న పాఠశాల యజమాన్యం పై అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ పాఠశాలకి సంబంధించి గతంలో ఆర్టిఐ ద్వారా వివరణ కోరగా ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. అంతేకాకుండా పలుమార్లు వివిధ దినపత్రికలలో వార్తల రూపంలో కథనాలు ప్రచురించిన అధికారులు స్పందించలేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పిల్లల వద్ద ఎంత ఫీజులు వసూలు చేస్తున్నరు, పాఠశాలలో ఎలాంటి వసతులు ఉన్నాయి, కనీస సౌకర్యాలు ఉన్నాయా లేవా, అని తెలుసుకొని ఈ పాఠశాల పై చట్టరీత్య తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## గురుకుల బాలుర ఎస్సీ పాఠశాలను అకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ హనుమంతరావు



**-మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం తోపాటు విద్యానందించాలి..**
**-నాణ్యతలేని కూరగాయలను సప్లై చేసిన వ్యక్తికి నోటీసులు జారీ..**
**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి**

మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహార భోజనం తోపాటు నాణ్యమైన విద్య అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం రోజు అనంతారంలో మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల బాలుర (ఎస్. సి ) పాఠశాలను కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. వంటశాలను పరిశీలించి , వంట చేసిన భోజనాన్ని పరిశీలించారు. భోజనం ఎలా పెడుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. వంట సరుకులలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా హాస్టల్ సరుకులు అలాగే కూరగాయలు సప్లై చేస్తే వారి పై మరియు సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నాణ్యతలేని కూరగాయలను సప్లై చేసిన వ్యక్తికి నోటీసులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సుబేదారి డీమార్ట్ ఎదురుగా వ్యక్తి దారుణ హత్య



**-వ్యక్తి ప్రాణం తీసిన వివాహేతర సంబంధం..**

**హనుమకొండ జిల్లా జనవరి 22(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా మడికొండ కి చెందిన మాచర్ల రాజ్ కుమార్ అనే వ్యక్తిని కత్తితో పొడిచి చంపిన ఏనుగు వెంకటేశ్వర్లు. బొల్లికొండ లావణ్య అనే మహిళ తో వివాహేతర సంబంధం పెట్టుకున్న రాజ్ కుమార్,వెంకటేశ్వర్లు ఇదే క్రమంలో ఇద్దరి మధ్య మాట మాట పెరిగి రాజ్ కుమార్ చేంజ్ హత్య చేసిన వెంకటేశ్వర్లు మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఎంజీఎం కు తరలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సుబేదారి పోలీసులు నిందితుడు,మృతడు ఇద్దరు ఆటో డ్రైవర్లు కావడం విశేషం.

# 35వ వార్డులో ప్రజా పాలన కార్యక్రమం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 22 ( మన వార్తా ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం లో స్థానిక కూలీ లైన్ 35 వార్డులో ప్రజా పాలన లో భాగంగా గ్రామసభ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇల్లుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారిలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిర్వహించారు లిస్టులో రానివారు ఇదే సభలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు ప్రజలు ఇందిరమ్మ ఇల్లులు కొత్త రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు సమర్పించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు కౌన్సిలర్ సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# టిపిటిఎల్ఎ ప్రెసిడెంట్ గా రహమాన్ నామినేషన్ దాఖలు..



**జమ్మికుంట, జనవరి 22( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్ (టీ పి టీ ఎల్ ఏ ) జమ్మికుంట మండల అధ్యక్షులుగా స్రవంతి జూనియర్ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్న మహమ్మద్ రహమాన్ బుధవారం ఎలక్షన్ కమిటి గా వ్యవహరిస్తున్న డాక్టర్ పుల్లూరి సంపత్ రావు తమ అనుచరులతో నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండల ప్రెసిడెంట్ గా పోటీకి నిలుస్తున్న రహమాన్ మాట్లాడుతూ ప్రైవేటు ఉపాధ్యాయులు, లెక్చరర్స్ తమ సమస్యల కోసం పోరాడుతానని, అందరికీ హెల్త్ కార్డులు, పిఎఫ్ లు కట్టించడం కోసం యాజమాన్యాలతో పోరాటం చేస్తానని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో పనిచేస్తున్న వారికి సెలవు దినాలు వర్తించేలా కృషి చేస్తానని విద్యావంతులైన ఉపాధ్యాయులు మా విన్నపాన్ని మన్నించి ఈనెల 26న జరిగే ఎన్నికల్లో నాకు ఓటు వేసి గెలిపించగలరని ఓటర్లను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త మహమ్మద్ అంకూస్, ఉపాధ్యాయులు చుక్క భాస్కర్, కొండ విజయ్, అంజిబాబు, శ్రీనివాస్, కిషన్,రాజేందర్, తబస్సుమ్, స్వప్న, మమత, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ



**-అర్హులు ఆందోళన చెందవద్దు...**
**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య..**

**హనుమకొండ జిల్లా జనవరి 22(మనవార్తప్రతినిధి):** నిరంతరం అర్హులకు ప్రభుత్వ పథకాలు అందుతాయని, ప్రభుత్వ పథకాల విషయంలో ఎవరు కూడా ఆందోళన చెందవద్దని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా నడికుడ మండలం రాయపర్తి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రజా పాలన గ్రామసభ ను నిర్వహించారు.ఈ గ్రామ సభ లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి రూపొందించిన ముసాయిదా జాబితాలోని పేర్లు చదివి వినిపించారు.గ్రామసభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ నాలుగు ప్రభుత్వ పథకాలకు సంబంధించి ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే గ్రామపంచాయతీ కార్యదర్శి కి లిఖితపూర్వకంగా తెలియజేయవచ్చన్నారు. ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న వారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి హెల్ప్ డెస్క్ లో దరఖాస్తులను అందించాలన్నారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వాటిని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల విషయంలో అర్హులందరికీ తప్పనిసరిగా పథకాలు అందుతాయని, ఎవరు కూడా ఆందోళన చెంద వద్దన్నారు. ముసాయిదా జాబితాలో పేర్లు లేని వారు ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంతకుముందు ఉన్న గృహలక్ష్మి పథకం కింద ఇల్లు కేటాయించబడి నిర్మాణం పూర్తి కానటువంటి లబ్ధిదారుల ను పరిగణనలోకి తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ, తహసీల్దార్ నాగరాజు, మండల ప్రత్యేకాధికారి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఇతర అధికారులు, ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**గజ్వేల్ జనవరి 22(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామానికి చెందిన పరికి సుమన్ ఇటీవల అకాల మరణం చెందారు ఈ విషయం తెలుసుకున్న గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ స్వప్న నరేందర్ రెడ్డి సీనియర్ నాయకుడు భైరయ్య బుదవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం మరియు ఆర్థిక సహాయం అందజేశారు అనంతరం నరేందర్ రెడ్డి, భైరయ్య మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి అండగా ఉండాలని వారిని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ లక్ష్యం..



**-వైస్ చైర్మన్ స్వప్నా కోటి..**

**జమ్మికుంట, జనవరి 22( మన వార్త ప్రతినిధి:** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ లక్ష్యమని,అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందుతాయని జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ స్వప్నా కోటి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో ఏర్పాటు చేసిన వార్డు సభలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేశినీ స్వప్నా కోటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డు అని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో ఇవ్వని ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు మరియు గత ప్రభుత్వ హయాంలో మీ సేవ కేంద్రాలలో రేషన్ కార్డులో పేర్ల తొలగింపు మరియు పేర్ల జమచేయుట వంటి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు,రేషన్ కార్డు లో పేర్ల మార్పు చేర్పుల ప్రక్రియ నిరంతరం వుంటుందని చెప్పారు. సోషల్ మీడియాలో ప్రభుత్వం మీద బురదజల్లే విధంగా వస్తున్న వార్తలు ఎవరు పట్టించుకోవద్దు అర్హుల%శీ%దరికీ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా అందిస్తుంది, అర్హులందరికీ అన్ని పథకాలు అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ శేఖర్, శ్రీకాంత్, ఆర్పీ జేరిపోతుల సృజన, సిబ్బంది ఉద్యోగులు కోడెం రాజు, దూడపాక స్వామి, అంగన్వాడి టీచర్ స్వప్న, కాంగ్రెస్ నాయకులు దేశిని శ్రీనివాస్, ఎండి సజ్జు ,ఉడత వెంకటేష్, ఆడెపు దేవరాజ్ ,ఎండి ఖలీల్, మంద సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్లు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు



**హసన్ పర్తి జనవరి 22(మనవార్త ప్రతినిధి):** వర్ధన్నపేట నియోజకవర్గం రెండవ డివిజన్ పరిధిలోని గుండ్ల సింగారం గ్రామంలో వర్ధన్నపేట నియోజకవర్గం శాసనసభ్యులైన కె ఆర్ నాగరాజు, మరియు వరంగల్ మేయర్ గుండు సుధారాణి ,గారు రెండో డివిజన్ కార్పొరేటర్ రవి నాయక్, మాజీ కార్పొరేటర్ సింగల్ కల్పన , ఆధ్వర్యంలో జి వి ఎస్ ఆర్ కాలనీ లోని సిసి రోడ్లు ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండ్ల సింగారం కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షులు మాదాసి అజయ్. సోషల్ ఇన్చార్జ్ వర్ధన్నపేట పుట్ట తిరుపతి, ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యుడు నమిల్ల భాస్కర్, గాది రాజయ్య, మరియు జి బి ఎస్ ఆర్ కాలనీ కరుణాకర్, లింగాల జనార్ధన్, కుక్కమూడి వంశీ ,కుక్కల రాజు, లక్ష్మణ్, యాకయ్య, ప్రశాంత్ ,గోపి, మల్లయ్య, రాజేందర్ ,తిరుపతి, సుమన్ ,యుగంధర్, అరుణ, మహేందర్, సురేష్, నాగరాజు, మరియు మహిళలు అరుణ, స్రవంతి, శ్రీలత ,అంజలి , కాలనీ పెద్ద సంఖ్యలో మహిళలు సభ్యులంతా కార్యక్రమంలో విజయవంతంగా పాల్పంచుకోవడం జరిగింది.మర్పించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు కౌన్సిలర్ సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా నాయకులకు పాలాభిషేకం రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా

# ఇందిరా ఆత్మీయ భరోసా పథకాలు అందించిన గొప్ప నాయకులు



**వేములవాడ జనవరి 22 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)** వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు రైతు భరోసా ఇందిరా ఆత్మీయ భరోసా పథకాలు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే పథకాలని ఈ పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కరి కూడా ఇందిరమ్మ ఇల్లు గాని, రేషన్ కార్డులు గాని ఇవ్వని ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అని వారన్నారు. ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం 13 నెలల్లో ప్రతి పేదవాడికి అందవలసినటువంటి రేషన్ కార్డులు గాని, ఇందిరమ్మ ఇల్లు గాని అందాలని గొప్ప నిర్ణయం తీసుకోవడం జరిగిందని వారన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని పథకాలు అందే విధంగా స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవ తీసుకొని అందరికీ అందే విధంగా చేస్తారని వారన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రతి పథకం పేదవాడికి అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని వారన్నారు. ఈ ప్రభుత్వం మీ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని కోరుకున్న ప్రభుత్వం బుధవారం రోజున కాంగ్రెస్ ప్రభుత్వం అని వారు గుర్తు చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించి ప్రతి ఒక్కరిని గెలిపించవలసిందిగా వారు కోరారు ఈ కార్యక్రమంలో ఎదురుగట్ల మాజీ సర్పంచ్ సోయినేని కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్. బత్తిని ఎల్లా గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు వంగపల్లి మల్లేశం. బొడ్డు రాములు, మైనార్టీ సెల్ ఆదిల్ పాషా. ఎడపల్లి అనిల్, దానే కొమురయ్య. చిలుక ప్రభాకర్. హరినందన్ రెడ్డి. జైపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అశీల శేఖర్ నరేష్, చింతలపూడి రాజు, నరసయ్య ఎల్లయ్య, శ్రీకాంతు రాజు, రమణారెడ్డి గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రులకు ఘన స్వాగతం పలికిన వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్ జనవరి 22 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** కరీంనగర్ పర్యటనకు విచ్చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కరీంనగర్ లోని హెలిప్యాడ్ వద్ద బుధవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఘన స్వాగతం పలికారు. మంత్రులను శాలువాలతో సత్కరించారు. అనంతరం తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో జరిగిన గ్రామసభకు మంత్రులతోపాటు రాజేందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 26వ తేదీ నుంచి నాలుగు పథకాలను ఏకకాలంలో అమలుకు శ్రీకారం చుట్టబోతున్నారని పేర్కొన్నారు. ఇంత పెద్ద ఎత్తున ఒకేసారి నాలుగు పథకాలను ప్రారంభించుకోవడం ఏ రాష్ట్రంలోనూ జరగలేదని తెలిపారు. నాడు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నదని చెప్పారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నారు. దీంతోపాటు రైతులకు ఏటా 12 వేల రూపాయలను రైతు భరోసా కింద అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వెలిచాల రాజేందర్ రావ్ సూచించారు. అర్హులైన పేదలందరికీ పథకాలు అందుతాయని పేర్కొన్నారు.

## జిల్లా పోలీస్ అధికారుల సంఘం వార్షిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 22 ( మన వార్తా ప్రతినిధి )** జిల్లా పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2025 సంవత్సర క్యాలెండర్ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు అధికారులు మరియు సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు. వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యానారాయణ, కార్యాలయ ఏవో మంజ్య నాయక్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, హెూమ్గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు,ఉపధ్యాక్షుడు ఏశోబు,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.వెంకటేశ్వర్లు, జానీమియా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగ చేసుకోవాలి

**–అనిశెట్టిపల్లి గ్రామ సభలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్..**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 22 ( మన వార్తా ప్రతినిధి )**
ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాల అమలులో భాగంగా నిర్వహించు గ్రామసభలలో రెండవ రోజు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ లక్ష్మీదేవి పల్లి మండలం అనిశెట్టిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో పాల్గొన్నారు. గ్రామసభ తీరు, దరఖాస్తు ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో మండల ప్రత్యేక అధికారి మరియు గ్రామపంచాయతీ సెక్రటరీ నాలుగు సంక్షేమ పథకాల అర్హుల జాబితాను సభకు చదివి వినిపించారు. అర్హుల జాబితాలో వచ్చిన అభ్యంతరాలను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు గ్రామీణాభివృద్ధికి దోహదపడతాయి అన్నారు. ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఈ గ్రామ సభలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. అర్హులకు జాబితాలో పేరు రానివారు ఆందోళన చేయాల్సిన అవసరం లేదని గ్రామ సభలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్లలో దరఖాస్తులు సమర్పించాలని అన్నారు. గ్రామ సభల నిర్వహణ అర్హులను, అనర్హులను గుర్తించడానికి మరియు అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడానికి అని ఆయన తెలిపారు. దరఖాస్తుదారులు గ్రామ సభలలో కానీ ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాలలో సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పీవీ చలపతిరావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామపంచాయతీ సెక్రటరీ మరియు సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వృద్ధుల పట్ల ఆత్మీయతను చూపాలి

**–జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి..**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 22( మన వార్తా ప్రతినిధి )**
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి బుధవారం అశ్వాపురం మండలంలో ఉన్న వృద్ధాశ్రమాలైన మానవీయ వృద్ధుల ఆశ్రమం, ఆరిఫా రోష్ని వృద్ధాశ్రమం, మరియు మణుగూరు మండలంలో ఉన్న పిల్లల ఆశ్రమాలైన శ్రీ విద్యాభ్యాస డెకేషనల్ చారిటీ ట్రస్ట్, బాల సదన్ శివలింగాపురం ను సందర్శించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. వృద్ధాప్యం శాపం కాదని వృద్ధులు తమ జ్ఞానం మరియు అనుభవంతో మన సమాజాన్ని సుసంపన్నం చేయడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. వృద్ధ తల్లిదండ్రులను చూసుకోవలసిన బాధ్యత వారి కుమారులు పైన ఉంటుందని, వారి పోషణను చూడకుండా నిరాధారణకు గురి చేసినట్లయితే సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ యాక్ట్ ప్రకారం ఆర్డీవో కోర్టులో దరఖాస్తును ఇవ్వడం ద్వారా సమస్యను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. సీనియర్ సిటిజన్స్ మలిదశలో వారు కోరుకునేది చిన్న పలకరింపు మరియు ఆత్మీయత అని తెలిపారు. న్యాయ సంబంధమైన సమస్యలు ఏమైనా ఉంటే డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కు దరఖాస్తును ఇవ్వడం ద్వారా ఉచితంగ పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, పారా లీగల్ వాలంటీర్లు, ఆశ్రమ నిర్వాకులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం 36వ వార్డులో ప్రజా పాలన కార్యక్రమం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 22 ( మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం లో స్థానిక 36 వార్డులో ప్రజాపాలనలో భాగంగా గ్రామసభ ఏర్పాటు చేశారు ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇల్లులు కోసందరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలు తెలియపరిచారు ఇందిరమ్మ ఇల్లులు రేషన్ కార్డులు లిస్టులో రానివారు ఇదే సభలో కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని తెలియపరిచారు మున్సిపల్ అధికారులు ఏవైనా అభ్యంతరాలు ఉన్నచో తెలియపరచడానికి కోరారు ఈ కార్యక్రమంలోవార్డు కౌన్సిలర్ బీమా శ్రీవల్లి మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక స్తోమత లేక ఆగిన నిరుపేద గుండె



**గంభీరావుపేట జనవరి 22 మన వార్త ప్రతినిధి**
బరిగెలగూడెం కాలనీ లోని ఎర్రోల్ల బాల నర్సు అనే వ్యక్తి గత వారం రోజులుగా హై బిపి తో హైదరాబాదులోనే ఉస్మానియా హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణించాడు అతనికి భార్య ఇద్దరు కూతుళ్లు ఆర్థిక ఇబ్బంది వల్ల కార్పొరేట్ హాస్పిటల్కు పోక ఆర్థిక సమస్యల వల్ల ఒక నిండు ప్రాణాన్ని కోల్పోయారు అన్ని తాను చిన్న కూతురు తలకొరివి పెట్టింది ఆమెను చూస్తూ కాలనీవాసులుశోకసముద్రంలో మునిగిపోయారు వీరిని ప్రజా ప్రతినిధులు మరియు ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం చేసే ఆదుకోవాలనిభార్య సుజాత, కూతుర్లు దివ్య, నవ్య విజ్ఞప్తి చేశారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజన్నసిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కమిటీ నియామకం




**వేములవాడ జనవరి 22 ( మన వార్త ప్రతినిధి జాయరపు శ్రీధర్ )**జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య గారి ఆదేశాల మేరకు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మేకల పరుశురాం గారి ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నుకోవడం జరుగుతుంది. వీర్నపల్లి మండల అధ్యక్షుడుగా పరమల్ల మల్లేశం యాదవ్, ఉపాధ్యక్షులుగా శీర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పొన్నం దేవరాజ్, విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగ సముద్రాల సంతోష్, నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్,జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు కాసర్ల అరుణ్ కుమార్, అర్బన్ మండల కార్యదర్శి సామల రమేష్, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# కుటుంబ క్షేమం కోసమైన హెల్మెట్ ధరించి వాహనం నడపండి

**–వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్...**



**హనుమకొండ జిల్లా జనవరి 22(మనవార్త ప్రతినిధి):**మీ కుటుంబం క్షేమం కోసమైన ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ వాహనదారులకు సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీకి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా హజరయి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీని పరిపాలన విభాగం అదనపు డిసిపి రవి పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సి వుంటుందని, ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, హెల్మెట్ ధరించడం అలవాటుగా మార్చుకోవాలని, ద్విచక్ర వాహన ప్రమాదాల్లో అధికంగా తలకు గాయాలు అయి వాహనదారుడు మరణిస్తున్నాడని, ప్రతి వాహన దారుడు క్షేమంగా వారి గమ్య స్థానాలకు చేరుకోవడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని, తమ మీద ఆధారపడి జీవిస్తున్న మీ కుటుంటుంబ కోసమైన ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనం నడపడం అవసరమని తెలియజేసారు. ఈ కార్యక్రమములో జిల్లా రవాణాశాఖాధికారి పుప్పాల శ్రీనివాస్, అదనపు డిసిపి సురేష్‌కుమార్, ఎసిపిలు సత్యనారయణ,నాగయ్య, ఆర్.ఐలు స్పర్జన్ రాజ్, సతీష్, చంద్రశేకర్‌తో పాటు రోడ్డు రవాణా శాఖ, పోలీసు శాఖ చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లన్న సాగర్ ముంపు గ్రామం పల్లెపహాడ్ లో ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమం

**– ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ముంపు గ్రామాలైన వారికి వర్తింప చేయాలి..**



**గజ్వేల్ జనవరి 22(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని మల్లన్నసాగర్ ముంపు గ్రామమైన పల్లెపహాడ్ గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభ నిర్వహించినారు. ప్రజా పాలనలో నాలుగు పథకాలలో మల్లన్న సాగర్ ముంపు గ్రామాలైన వారికి మాత్రం ఇందిరమ్మ పథకం, న్యూ రేషన్ కార్డు కి సంబంధించిన లబ్ధిదారుల లిస్టు ను చదివి వినిపించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా మల్లన్న సాగర్ ముంపు గ్రామాలైన వారికి వర్తింప చేయాలని గ్రామస్తులు ఆందోళన చేశారు. ఎంపీవో చందన, ఏపీఎం శ్రీనివాస్, ఐ సి డి సి సూపర్వైజర్ శ్రీలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ గౌస్, గ్రామపంచాయతీ కార్యదర్శి స్వామి, స్పెషల్ ఆఫీసర్ శెంకర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒకరికి ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందని, ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26న సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని వివరించారు. విడతల వారీగా ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి అందించడం జరుగుతుందన్నారు. ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని కోరారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వివరించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా ముంపు గ్రామాలైన భూమిలేని వారందరికీ అందే విధంగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మాట్లాడుతామని తెలిపారు. బుధవారం ప్రజాపాలన దరఖాస్తులు న్యూ రేషన్ కార్డ్, యాడింగ్, స్ప్లిట్టింగ్ మొత్తం 203 దరఖాస్తులు రాగా, ఇందిరమ్మ ఇండ్లు సంబంధించి దరఖాస్తులు మొత్తం 43 అప్లికేషన్స్ వచ్చినావని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి నారాయణమ్మ, లక్ష్మి, ఆశ వర్కర్ కృష్ణవేణి, లక్ష్మీ, వివిధ పార్టీల నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తాం కార్పొరేటర్ అగం పాండు ముదిరాజ్



**నిజాంపేట్, జనవరి 22,(మన వార్త ప్రతినిధి రాజు)**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ అధ్యక్షతన బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ లిప్రజా పాలన అభయ హస్తం పథకాల అమలు వార్డు సభ నిర్వహించారు. సభలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డు జాబితాను వార్డు ఆఫీసర్లతో చదివి వినిపించారు. కొత్త దరఖాస్తులు కూడా తీసుకోవడం జరిగింది. కొత్త దరఖాస్తుదారులకు రశీదులను కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ మరియు ఎన్ఎంసి సభ్యులు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆగం పాండు ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమల్లోకి తీసుకువచ్చింది అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలను అందిస్తామని అన్నారు. గతంలో ఎవరైనా రేషన్ కార్డుల కు, ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకోక పోతే ప్రస్తుతం జరుగుతున్న వార్డు సభల్లో ధరకాస్తు చేసుకోవచ్చు అన్నారు అదేవిధంగా ప్రజా పాలనలో దరఖాస్తులు చేసిన లబ్ధిదారులకు 395 ఇండ్ల కోసం మరియు రేషన్ కార్డుల కోసం 325 లబ్ధిదారులు అర్హులుగా పొందారు అన్నారు. అదేవిధంగా ఇంటి నిర్మాణం కోసం 9 వచ్చాయన్నారు . ఈరోజు నిర్వహించిన వాడు సభలో 500 లబ్ధిదారులు ఇండ్ల కోసం మరియు 600 కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ ఆప్షన్ వాణి , నరేష్ ముదిరాజ్ ,సతీష్ ముదిరాజ్, ఖాదర్ మరియు స్థానిక డివిజన్ నాయకులు మరియు ఇతర నాయకులు డివిజన్ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మెగా ఉచిత వైద్య శిబిరం



**గంభీరావుపేట జనవరి 22 మనవార్త ప్రతినిధి**
సముద్రలింగాపూర్ గ్రామంలో హనుమాన్ రెడ్డి సంఘం భవనంలో ప్రతిమ ఫౌండేషన్ వారిచే ఒక రోజు మెగా వైద్యా శిబిరంను స్నేహ సోషల్ సేవా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి మాజీ సర్పంచ్ పూజం భూమరాజు ఆధ్వర్యంలో నిర్వహించి గ్రామస్తులకు వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది,కొన్ని రకాల వ్యాధులను గుర్తించి ప్రతిమ దవాఖానకు రెఫర్ చేయడమైంది, వైద్యా శిబిరానికి పూర్తి స్థాయిలో ఫ్యాక్స్ డైరెక్టర్ రాగుల అంజిరెడ్డి, గంజి ప్రసాద్,కొలకాని సతీష్ లు సహకరించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీమతి కోమిరిశెట్టి విజయ తిరుపతి విచ్చేసారు, అలాగే మాజీ ఎంపిటిసి మేర్గు నాగభూషణం,కామిడి సదశివరెడ్డి,వాజీద్ హుస్సేన్, రాజయ్య,గద్దల గణేష్,బిట్ల దేవయ్య, లక్ష్మీ నర్సింలు,దేవేంద్రం,తిరుపతి, అధ్యక్షురాళ్లు పరుకాల సంధ్య,బిజిలి స్వాతి,ప్రతిమ మార్కెటింగ్ చైర్మన్ కౌశిక్ రెడ్డి, ప్రతిమ ఫౌండేషన్ ఛైర్మన్ గీతారెడ్డి, మరియు వైద్య బృందం, మరియు రాజిరెడ్డి, బాల్ శంకర్,వెంకటలక్ష్మీ లు పాల్గొన్నారు,స్నేహ సోషల్ సేవా స్వచ్ఛంద సంస్థ.

# వార్డు సభ బ్యానర్ చింపడం హేమనీయ చర్య..

**–మొలుగూరి సదయ్య...**



**జమ్మికుంట, జనవరి 22( మన వార్త ప్రతినిధి):**ప్రజా పాలన భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేపట్టిన నాలుగు పథకాలకు అర్హులనుండి దరఖాస్తులు స్వీకరించడానికి వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు మొలుగూరి సదయ్య తెలిపారు. ఇందులో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 14 వార్డులో వార్డు సభ బ్యానర్ ను బీ ఆర్ ఎస్ నాయకులు చింపడం హేమనియ చర్య అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన లో భాగంగా ప్రజల వద్ద నుంచి అభివృద్ధి కార్యక్రమాలకు లబ్ధిదారుల ఎంపిక కొరకు వారి నుంచి దరఖాస్తు స్వీకరించడం జరుగుతుందని, అందులో ఇండ్లు లేని వాళ్ళు గృహం కోసం, రేషన్ కార్డు లేని వారు రేషన్ కార్డు కోసం,వివిధ పథకాల గురించి దరఖాస్తు స్వీకరించబడుతుందని తెలిపారు. బుదవారం 14 వార్డు కౌన్సిలర్ భోగం సుగుణ కుమారుడు టిఆర్ఎస్ కార్యకర్త భోగం వెంకటేష్ అకారణంగా, అవివేకంగా సభ బ్యానర్ ను చింపుతూ మురికి కాలువలో వేసి తొక్కుతూ బూతు మాటలు మాట్లాడడం అవివేక చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తుంటే చూస్తూ ఓర్వలేక బీ ఆర్ ఎస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, హేమనీయ చర్యలకు పాల్పడుతున్నారని,అది టిఆర్ఎస్ పార్టీకే చెందిందని అన్నారు. గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఒక డబుల్ బెడ్ రూమ్ గాని, నూతన రేషన్ కార్డు గాని పేదలకు ఇవ్వలేదు ఏం ముఖం పెట్టుకొని టిఆర్ఎస్ పార్టీ నాయకులు వార్డు సభ బ్యానర్లు చింపి బూతులు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. ప్రజలు ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల లిస్టులో పేర్లు లేకున్నా, కొత్త రేషన్ కార్డు లిస్టులో పేరు లేకున్నా ఎవరు అయోమయానికి గురి కావాల్సిన అవసరం లేదని, ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందుతాయి..




**-మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాన్...**

**హుజురాబాద్, జనవరి 22( మన వార్త ప్రతినిధి):** స్థానిక హుజురాబాద్ పట్టణంలోని 30 వార్డ్ విద్యానగర్ లో మాతృశ్రీ డిగ్రీ కాలేజ్ ముందు బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, కమిషనర్ సమ్మయ్య హాజరైనారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గందె రాధిక మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులందరికి ప్రభుత్వ పథకాలు అందించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ గ్రామ సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రభుత్వ పథకాలైన నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు అర్హులకు అందజేస్తారని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య మాట్లాడుతూ ప్రజా పాలన నిరంతర ప్రక్రియ అని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు రానివారు నిరాశ పడకుండా, మళ్లీ ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నచో సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు ఎంపిక చేసి అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే వార్డు కౌన్సిలర్ తోట రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.... రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు రానివారు అసంతృప్తి చెందవలసిన పనిలేదని, గ్రామసభ, ప్రజా పాలన నిరంతరం కొనసాగుతుందని, రానివారికి మళ్ళీ దరఖాస్తులు ఈ రోజున తీసుకున్నామని, దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి నూతన రేషన్ కార్డులు, అలాగే ఇందిరమ్మ ఇల్లు, ఇంటి ఖాళీ స్థలం లేనివారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ గ్రామ సభలో ఇందిరమ్మ ఇళ్లకు 25, నూతన రేషన్ కార్డుల కోసం 35, రేషన్ కార్డుల్లో నూతన పేర్లు నమోదు చేయడానికి 19, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 02, మొత్తం దరఖాస్తులు 81 వచ్చాయి. వీటిని పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని కౌన్సిలర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, 30 వ వార్డు ఆఫీసర్ రావుల రమేష్, 9వ వార్డు ఆఫీసర్ సరిత, 3వ వార్డు ఆఫీసర్ రవీందర్, జూనియర్ అసిస్టెంట్ రాజేష్, వార్డు జవాన్ ప్రతాపరాజు, రెవిన్యూ అధికారి, హుజురాబాద్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రేణికుం ట్ల .సందీప్, హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చిట్యాల రేవంత్ ,30 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకుడు దిల్ శ్రీనివాస్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి ముఠాను అరెస్ట్ చేసిన కె యు పోలీసులు



**హానన్ వర్తి జనవరి 22(మనవార్త ప్రతినిధి):** బుధవారం రోజున మధ్యాహ్నం 3:00 గంటల ప్రాంతం లో పేగడపల్లి డబ్బాలు, గుండ్ల సింగారం ఏరియా లో కె యు పోలీసు లు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పోలీస్ లను చూసి గుండ్ల సింగారం స్మశాన వాటిక నందు 5 గురు వ్యక్తులు పారిపోతుండగా వారిని పట్టుకుని విచారించగా వారివద్ద నుండి 270 గ్రాముల గంజాయి దొరికింది వెంటనే వారిని అదుపులోనికి తీసుకుని విచారించ గా వారు ఈ గంజాయి ని మహారాష్ట్ర నాగపూర్ నుండి తీసుకుని వచ్చి గుండ్ల సింగారం నందు గంజాయి సేవిస్తున్నారు. వారి సెల్ ఫోన్లు మరియు గంజాయిని ప్రొసీజర్ ప్రకారం సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం అని ఎస్ ఐ రవీందర్ తేలిపారు.నిందితుల వివరాలను గాదె ఇజ్జే పాల్, తండ్రి స్వామీ, గుండ్ల సింగారం, బస్కుల భాస్కర్, తండ్రి విష్ణు వర్ధన్, గుండ్లసింగారం మాదాసి రాఘవ తండ్రి శరత్, గుండ్ల సింగారం లావుడ్య నవీన్, తండ్రి ఈర్య, గుండ్ల సింగారం శిర్వాటి ఈశ్వర్, తండ్రి సాయిలు, వాజ్పాయ్ కాలనీ అని నివసితులు అని ఎస్ ఐ రవీందర్ తెలిపారు.

# దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం..



**-మాజీ సర్పంచ్ గొడిశెల జితేందర్ గౌడ్..**

**ఇల్లంతకుంట జనవరి: 22 (మన వార్త ప్రతినిధి)** ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగపూర్ గ్రామానికి చెందిన కూర సత్తయ్య (80) బుధవారం మృతి చెందడం జరిగింది. కూర సత్తయ్య గ్రామంలో చిన్నపాటి కిరాణం షాప్ నడిపించుకుంటూ పొట్ట కూటి కోసం సత్తయ్య వారి భార్య అనసూర్య జీవనం సాధిస్తున్నారు. బుధవారం రోజున సత్తయ్య అనారోగ్యంతో మరణించాడని గ్రామ సర్పంచ్ గొడిశెల జితేందర్ గౌడ్ కి విచారణ ఇవ్వగానే సర్పంచ్ జితేందర్ గౌడ్ వారి ఇంటికి వెళ్లి ఆ కుటుంబానికి ప్రగడ సానుభూతిని తెలియజేస్తూ మృతుని భార్య అనసూర్యకు మనోధైర్యాన్ని ఇచ్చి అన్ని వేళలో అందుబాటులో ఉంటామని తెలియజేస్తూ. కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల కొరకు తక్షణ సహాయం 5000,వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుండె ఆపరేషన్ కోసం ఎల్ ఓ సీ మంజూరు..



**జమ్మికుంట, జనవరి 22( మన వార్త ప్రతినిధి):** గుండె ఆపరేషన్ కోసం ఎల్ ఓ సీ ని మంజూరు చేయించి మానవత్వం చాటుకున్న సామాజికవేత్త సబ్బని వెంకట్. హుజురాబాద్ నియోజకవర్గం , బోర్నపల్లి గ్రామం 14 వ వార్డుకు చెందిన సమ్మెట సాయిరాం చిన్నతనం లోనే తండ్రిని కోల్పోయడు. గుండెకి సర్జరీ చేయాల్సిన పరిస్థితిలో ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని, ఆర్థిక పరిస్థితి బాగాలేదని లేదని వెంకట్ అనుచరుడు బోర్నపల్లి కి చెందిన అర్జున్ మేడుదుల ద్వారా తెలిసిన వెంటనే ప్రముఖ సామాజికవేత్త సబ్బని వెంకట్ స్పందించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి గంటల వ్యవధిలోనే వైద్యఖర్చుల కోసం కావాల్సిన రూ . 1,25,000 ల ఎల్ ఓ సీ మంజూరు చేయించారు. సర్జరీ కి కావాల్సిన రక్తం కూడా ఏర్పాటు చేసారు.

## అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు సంక్షేమ పథకాల అమలు రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




**-రుద్రంగి మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్న మంత్రి ఉత్తమ్..**

**రుద్రంగి మండలం జనవరి -22 ( మన వార్త ప్రతినిధి:దెబ్బట్టి ప్రవీణ్ )** రాష్ట్రంలోనే చివరి లబ్ధిదారుడి వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం రాష్ట్ర నీటి పారుదల , పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి రుద్రంగి మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలకు, రైతులకు, రైతు కూలీలకు, నిరుద్యోగులకు , పేదలకు ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం స్వతంత్ర భారతదేశంలో మేలు చేయలేదని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి సుమారు 90 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని, గత 10 సంవత్సరాల కాలంలో ఎప్పుడు ఈ స్థాయిలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, కేవలం 40 వేల కార్డులు మాత్రం అందించారని అన్నారు. జనవరి 26 నాడు ప్రారంభించి రాష్ట్రంలో అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు రేషన్ కార్డు వచ్చే వరకు ప్రక్రియ కొనసాగుతుందని, రాజకీయాలకు అతీతంగా రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తు చేసిన, మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసినా, గ్రామ సభలలో దరఖాస్తు ఇచ్చిన విచారించి అర్హత మేరకు కార్డులు మంజూరు చేస్తామని అన్నారు. గ్రామ సభలో ప్రకటించే ప్రాథమిక జాబితాలో పేరు లేని పక్షంలో దరఖాస్తు సమర్పిస్తే అర్హతను పరిశీలించి రేషన్ కార్డు మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలు మండల కేంద్రాలు మున్సిపాలిటీలలో ఉన్న ప్రజాపాలన కేంద్రాలలో కూడా దరఖాస్తులు సమర్పించవచ్చని మంత్రి పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు ప్రస్తుతం దొడ్డు బియ్యం సరఫరా అవుతున్నాయని, వీటిని చాలా మంది తినడం లేదని, నూతన రేషన్ కార్డుల జారీ తరువాత ప్రతి ఒక్కరికి 6 కిలోల నాణ్యమైన సన్న బియ్యం రేషన్ కార్డుల ద్వారా సరఫరా చేస్తామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఉన్న సమయంలో సాచురేషన్ పద్దతిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మించామని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మరోసారి ఇందిరమ్మ ఇండ్లు పథకం ప్రారంభిస్తున్నామని, స్థానిక ఎమ్మెల్యే సొంత ఊరు కాబట్టి ఇక్కడ 100 శాతం అర్హులకు మొదటి దఫా లోనే ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని, గ్రామ సభలలో ప్రతిపక్ష పార్టీ నాయకులు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని కోరారు. జనవరి 26 నుంచి ప్రారంభించి అర్హత ప్రకారం రేషన్ కార్డులను అందరికీ జారీ చేస్తామని అన్నారు. అనంతరం మంత్రులు కలికోట - సూరమ్మ ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. పనులు వేగంగా పూర్తి చేసి, ప్రాజెక్ట్ పరిధిలోని భూములకు సాగునీటిని ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మిగిలిన ఇతర పనులకు అన్ని నిధులను త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఎస్పీ అఖిల్ మహాజన్, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఏడీ మైన్స్ క్రాంతి కుమార్, కో ఆపరేటివ్ చైర్మన్ మోహన్ రెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో కంది శశిధర్ రెడ్డి పౌండేషన్ ఆధ్వర్యంలో పి హెచ్ సి కి వాటర్ ఫిల్టర్



**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం , సంక్రాంతి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రభుత్వ వైద్యులు డాక్టర్ కట్ట విజయ్ , డాక్టర్ ఎం మోజస్ రాజ్ , హెచ్ ఈ ఓ జి. నరసింహను శాలువాతో సన్మానించి శశిధర్ రెడ్డి ఫౌండేషన్ మెమోంటోలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ్ మోజస్ రాజ్ మాట్లాడుతూ శశిధర్ రెడ్డి ఫౌండేషన్ నుంచి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున ప్రభుత్వ ఆసుపత్రికి పేద ప్రజలు చాలామంది వస్తారని టాబ్లెట్స్ వేసుకొని తాగడానికి మంచినీటి సమస్య ఉన్నందున మీ ఫౌండేషన్ నుంచి వాటర్ ఫిల్టర్ కావాలని వైద్యులు కోరగా వెంటనే ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ రెడ్డి , శ్వేతా రెడ్డి , హర్షవర్ధన్ రెడ్డి , సూపర్వైజర్ అంజుమ్ స్టాఫ్ నర్స్ రజిత హెల్త్ అసిస్టెంట్ యాకయ్య , ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ , సందీప్ ఆరోగ్య కార్యకర్త లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి దళిత బంధు సాధన సమితి డెడ్లైన్..



**-ఫిబ్రవరి 5 తారీకు లోపు రెండో విడత దళిత బంధు నిధులు విడుదల చేయాలి..**

**జమ్మికుంట, జనవరి 22( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 5వ తారీఖు లోపు రెండో విడత దళిత బంధు నిధులు విడుదల చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళిత బంధు బాధితులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో వేల మంది లబ్దారులతో బాధితులతో కలిసి చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిస్తామని కోగిల మహేష్ కొలుగూరి సురేష్ హెచ్చరించారు. జమ్మికుంట పట్టణంలో నిర్వహించిన దళిత బంధు బాధితుల సమావేశంలో పాల్గొన్న కోకిల మహేష్ గత 13 నెలలుగా శాంతియుత మార్గంలో నూతన ప్రభుత్వానికి రెండో విడత దళిత బంధు లబ్ధిదారులు తమ ఆకాంక్షను తెలుపుతున్న కూడా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. ఇప్పటికైనా స్పందించకుంటే కచ్చితంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో దళితుల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. చింతకాని మండలంలో సాధ్యమైన రెండో విడత దళిత బంధు నిధుల విడుదల రాష్ట్రంలో ఎందుకు సాధ్యం కావడం లేదని ప్రశ్నించారు. ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని అన్నారు. దళితులను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తే అదే దళితులు రాజకీయంగా ప్రభుత్వాన్ని పాతర వేయడం రాబోయే రోజుల్లో చూస్తారని అన్నారు. రెండో విడత దళిత బంధు కోసం నిరంతరం పోరాటం చేస్తామని దళితులకు న్యాయం చేస్తే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని కడుపులో పెట్టి కాపాడుకుంటామని, లేకపోతే ఊరురా దండోరా వేసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. దళితుల అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే నిధులను విడుదల చేసి దళితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ దళిత బంధు సాధన సమితి నాయకులు కొలుగూరి నరేష్, ఆకాష్, బిక్షపతి, రమేష్, ఉదయ్, విజయ్, శ్రీకాంత్, రీటా,సరిత, అరుణ ,ప్రవీణ్, రాష్ట్ర నాయకులు ఆరెందుల కుమారస్వామి, తదితరులు దళిత బంధు బాధితులు పాల్గొన్నారు.

# పత్రికా రంగంలో 'సూర్య దినపత్రిక' ప్రత్యేకం




**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**

**-సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ...**

**వేములవాడ జనవరి 22 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సూర్య వార్తా దినపత్రిక-2025 క్యాలెండర్ ను బుధవారం ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా "సూర్య" దిన పత్రిక ఆర్ సి ఇంచార్జి మహమ్మద్ రఫీక్ కు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పత్రికా రంగంలో 'సూర్య దినపత్రిక' ప్రత్యేకమైందని ప్రశంసించారు. ప్రజా సమస్యలపై "సూర్య" దినపత్రిక అందిస్తున్న వార్తా కథనాలు అభినందనీయమని కొనియాడారు. పాత్రికేయులు నిజాలను నిర్భయంగా కథనాల రూపంలో బహిర్గతం చేయాలని, ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను వెలికితీస్తూ, సమాజ శ్రేయస్సును పాటుపడాలన్నారు. ప్రభుత్వ పథకాలు చేరేలా సమాచారం చేరవేయలన్నారు. ప్రభుత్వాలు, ప్రజలకు వారధిగా నిలుస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, నవ సమాజ నిర్మాణంకు కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం ఆర్ సి ఇంచార్జి రఫీక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, ప్రధాన కార్యదర్శి జితేందర్ రావు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సయ్యద్ అలీ వివిధ పత్రికల పాత్రికేయులు పాల్గొన్నారు.